News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :244 | ఖమ్మం | మంగళవారం అక్టోబర్ 14, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## జూబ్లీహిల్స్‌లో ఓట్ల గోల్‌మాల్.. ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు!



- ఓట్ల చోరీపై ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు
- ఓట్ల చోరీపై మూడు విజ్ఞప్తులు చేసిన కేటీఆర్
- వెంటనే పూర్తిస్థాయి విచారణ జరగాలన్న కేటీఆర్
- క్షేత్రస్థాయిలో కుమ్మక్కైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్న కేటీఆర్

వివరాలు 2లో..

## దేవాదుల నీళ్లు తుంగతుర్తికి తెస్తా .. రూ. 1000 కోట్లతో ప్రతిపాదనలు

- ఎస్సారెస్పీ ఫేజ్-2 ఘనత దివంగత ఆర్డీఆర్ దే
- జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



దేవాదుల నీళ్లను తుంగతుర్తి నియోజకవర్గానికి తెస్తానని, అదే తమ ప్రభుత్వ సంకల్పమని ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రూ.1000 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా అభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తానని ఆయన హామీ

వివరాలు 2లో..



# గిరిజన కార్మికుల ఆకలి బాధలు ముగ్గురు మంత్రులకు కనిపించడం లేదా..!

- గిరిజన హాస్టల్ కార్మికుల నోటికాడి బువ్వ గుంజుకుంటున్న కాంగ్రెస్ సర్కార్.....
- గిరిజన హాస్టల్స్ మూసివేసే పరిస్థితి వచ్చిన స్పందించని ప్రభుత్వం......
- డైలీ వేజ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు....
- ఐ టి డి ఏ ముందు గిరిజన కార్మికుల 72 మహాధర్నా.....
- భారీగా తరలి వచ్చిన డైలీ ఇమేజ్ అవుట్సోర్సింగ్ కార్మికులు.....
- గిరిజన కార్మికులకు ప్రజాసంఘాల నుండి పెరుగుతున్న మద్దతు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 13,ఉమ్మడి ఖమ్మం జిల్లాలోవున్న ముగ్గురు మంత్రులకు గిరిజన విద్యార్థులకు వండిపెట్టే హాస్టల్ కార్మికుల ఆకలి బాధలు కనిపించడం లేదని, గిరిజన కార్మికుల నోటికాడి బువ్వను కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటుందని ఓట్లేసి గెలిపించిన పాపానికి జీతాలు తగ్గిస్తారా అని డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు ప్రశ్నించారు.డైలి వేజ్వర్కర్ల కు టైమ్ స్కేల్ ఇవ్వాలని అప్పటి వరకు కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని ,ఔట్ సోర్సింగ్ వర్కర్లకు జీవో 60 ప్రకారం 15600/- ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలతో పాటు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 32 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వ గిరిజన హాస్టల్ డైలీ వేజ్ కార్మికులు సోమవారం భద్రాచలం ఐటిడిఏ ముందు 72 గంటల మహా ధర్నాను ప్రారంభించారు. ఉదయం నుండి కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వందల సంఖ్యలో కార్మికులు తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాన్ని విరమించేది లేదని ఐటిడిఎ ఎదుచబైటాయించారు. స్థానిక గిరిజన ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి తో మాట్లాడి గిరిజన కార్మికులకు పాత జీతాలను చెల్లించాలని.డిమాండ్చేశారు. 72 గంటల ధర్నా సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ గిరిజన కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని చదువుకోవాల్సిన విద్యార్థులు పోయి దగ్గర మగ్గిపోతుంటే విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు క్లీనింగ్ పనులు చేస్తున్నారని ఈ దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఒక్కొక్క కార్మికుడు నెలకు 16 వేల రూపాయల నష్ట పోయాడని అవుట్ సోర్సింగ్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ఐటిడిఏ పరిధిలో ఒక్కో ఐటిడిఎ కి ఒక్కో విధానాన్ని కొనసాగిస్తూ కార్మికుల పొట్టను కొట్టడం సరైనది కాదని మధు ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు గాని ప్రభుత్వ ఉద్యోగులకు గాని జీతాలు తగ్గిస్తే పనిచేస్తారా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. లక్షల్లో జీతాలు తీసుకుంటున్న ప్రజాప్రతినిధులకు కార్మికుల ఆకలి బాధలు కనిపించడం లేదా అనిప్రశ్నించారు.

వివరాలు 2లో..



## నేనేంటో అందరికీ తెలుసు.. కొండా సురేఖతో విభేదాలపై పొంగులేటి సంచలన కామెంట్స్!

- కొండా సురేఖ ఫిర్యాదు చేయడంపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- తానేమిటో అందరికీ తెలుసన్న మంత్రి
- తనపై ఫిర్యాదు చేయడానికి అసలు ఏముందని ప్రశ్న
- సహచర మంత్రులు ఫిర్యాదు చేశారనంటే నమ్మబుద్ధి కావడం లేదని వ్యాఖ్య

మంత్రి కొండా సురేఖతో విభేదాలపై మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. మేడారం జాతర కాంట్రాక్టు పనులను పొంగులేటి తన సొంత కంపెనీకి ఇచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని కొండా దంపతులు ఆరోపించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై పొంగులేటి స్పందిస్తూ వివరణ ఇచ్చారు.తన గురించి అందరికీ తెలుసని ఆయన అన్నారు. తాను రూ. 70 కోట్ల కాంట్రాక్టు కోసం ఆరాటపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. తనపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మశక్యంగా లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయడానికి అసలు విషయమేముందని ప్రశ్నించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలు ఇద్దరూ సమ్మక్క, సారక్కల్లా పనిచేస్తున్నారని ప్రశంసించారు.మేడారం అభివృద్ధి అంశంపై మాట్లాడుతూ, మేడారం అభివృద్ధికి రూ. 212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని అన్నారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని ఆకాంక్షించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటామని అన్నారు. ఎంత ఖర్చైనా మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.

## మోదీ నా మంచి మిత్రుడు.. అద్భుతంగా పనిచేస్తున్నారు

### ఈజిప్టు వేదికగా భారత ప్రధానిని పొగిడిన ట్రంప్

- ప్రధాని మోదీపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసలు
- గాజా శాంతి ఒప్పందం తర్వాత ఈజిప్టులో కీలక వ్యాఖ్యలు
- ఇటీవలే ఫోన్‌లో మాట్లాడుకున్న ఇద్దరు నేతలు
- భారత్‌లో అమెరికా కొత్త రాయబారి సెర్గియో గోర్ పర్యటన
- మోదీకి ట్రంప్ సంతకంతో కూడిన ఫొటో బహుమతి

వివరాలు 2లో..



## కోస్తాంధ్రను ముంచెత్తిన వర్షాలు.. మరో నాలుగు రోజులు గండం

- బంగాళాఖాతంలో ఆవర్తనాలతో కోస్తాలో కుండపోత వర్షాలు
- ఏలూరు జిల్లాలో జలమయమైన రోడ్లు.. ఆస్పత్రిలోకి వరద నీరు
- వరి పంటకు నష్టం తప్పదంటూ పశ్చిమ గోదావరి రైతుల ఆవేదన
- రాబోయే నాలుగు రోజులు కూడా భారీ వర్ష సూచన
- 16వ తేదీ నాటికి ఈశాన్య రుతుపవనాల ఆగమనం



వివరాలు 2లో..

## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి

- కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారన్న ఇజ్రాయెల్
- ఇజ్రాయెల్ చట్టసభ కనేసెట్ స్టాండింగ్ ఒవేషన్
- వచ్చే సంవత్సర నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరును ప్రతిపాదిస్తామన్న ఇజ్రాయెల్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. ట్రంప్ వంటి వ్యక్తులు ప్రపంచానికి మరింత మంది అవసరమని ఆకాంక్షించింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చ డంలో కీలక పాత్ర పోషించి నందుకు బెంజమిన్ నేతన్యాహు ప్రభుత్వం ట్రంప్‌కు ఘనంగా కృతజ్ఞతలు తెలిపింది.

వివరాలు 2లో..

## హైడ్రా ప్రజావాణి: రోడ్లు, పార్కుల ఆక్రమణలపై వెల్లువెత్తిన ఫిర్యాదులు

- హైడ్రా ప్రజావాణికి వెల్లువెత్తిన భూకబ్జా ఫిర్యాదులు
- మొత్తం 48 ఫిర్యాదులను స్వీకరించిన అధికారులు
- లే ఔట్లలో పార్కులు, రోడ్లను ఆక్రమిస్తున్నారని ప్రజల ఆవేదన
- చెరువులు, శ్మశాన వాటికలనూ వదలని కబ్జాదారులు
- ఫిర్యాదులపై చర్యలకు కమిషనర్ రంగనాథ్ ఆదేశాలు



హైదరాబాద్ మహానగరంలో భూకబ్జాలు, ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. పార్కులు, రోడ్లు, చెరువులు, చివరికి శ్మశాన వాటికలను కూడా వదలకుండా కబ్జాదారులు చెరబడుతున్నారు. ఈ సమస్యలపై బాధితులు సోమవారం జరిగిన హైడ్రా ప్రజావాణికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 48 ఫిర్యాదులు అందగా, వాటిలో అత్యధికం భూ ఆక్రమణలకు సంబంధించినవే కావడం గమనార్హం. ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వయంగా స్వీకరించి, తక్షణమే

వివరాలు 2లో..

## టెట్ పై సుప్రీంకోర్టులో.. తెలంగాణ ప్రభుత్వం రివ్యూ పిటిషన్


### విచారణకు స్వీకరించిన అపెక్స్ కోర్టు

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో ఆ తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. రివ్యూ పిటిషన్ ను కోర్టు స్వీకరించిన తర్వాత దానిపై విచారణ చేయనున్నది. పదవీ విరమణకు ఐదేండ్ల కంటే ఎక్కువ సర్వీస్ ఉన్న టీచర్లు తమ సర్వీస్‌ను

వివరాలు 2లో..




## పోలీస్ శాఖను మూసేయడమే మేలు.. ఏపీ పోలీసులపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు




- తిరుమల పరకామణి కేసులో పోలీసుల తీరుపై హైకోర్టు ఆగ్రహం
- సీఐడీలో ఐజీ పోస్టు లేదన్న వాదనపై తీవ్ర అసహనం
- ఆధారాలు తారుమారు చేయడానికే జాప్యమని అనుమానం
- రికార్డులు వెంటనే సీజ్ చేయాలని హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ ఈ నెల 17కు వాయిదా

వివరాలు 2లో..

## బీసీలకు 42% రిజర్వేషన్లపై స్టేను నిలువరించండి

- 50 శాతం పరిమితి నియమం తప్ప... రాజ్యాంగపరమైంది కాదు
- హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు




తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో 9పై స్టే విధిస్తూ హైకోర్టు ఈ నెల 9వ తేదీన జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేసింది. రిజర్వేషన్లపై 50%

వివరాలు 2లో..

## పోలీస్ శాఖను మూసేయడమే మేలు.. ఏపీ పోలీసులపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

తిరుమల పరకామణి కేసు విచారణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పోలీసుల పనితీరుపై హైకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఏకంగా రాష్ట్ర పోలీస్ శాఖను మూసివేయడమే మేలని సంచలన వ్యాఖ్యలు చేసింది.పరకామణిలో జరిగిన అవకతవకలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకోవాలని సెప్టెంబర్ 19న ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇంతవరకు ఆ పని పూర్తి చేయకపోవడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. దీనిపై సీఐడీ ఇచ్చిన వివరణపై మరింత అసహనం వ్యక్తం చేసింది. సీఐడీలో ఐజీ స్థాయి అధికారి పోస్టు ఖాళీగా ఉందని, అందుకే ఆదేశాలు అమలు చేయలేకపోయామని చెప్పడంపై తీవ్రంగా స్పందించింది."ఒక పోస్టు లేదనే కారణంతో కోర్టు ఉత్తర్వులను పక్కన పెడతారా? డీజీపీ, మొత్తం పోలీస్ శాఖ నిద్రపోతోందా? ఇదేనా మీరు పనిచేసే విధానం?" అని ఉన్నత న్యాయస్థానం పోలీసులను సూటిగా ప్రశ్నించింది. ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను తారుమారు చేసేందుకే ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేసింది.తక్షణమే ఐజీ స్థాయి అధికారిని నియమించి, తమ నిబద్ధతను చాటుకోవాలని పోలీస్ శాఖకు హైకోర్టు సూచించింది. పరకామణికి సంబంధించిన అన్ని రికార్డులను వెంటనే సీజ్ చేసి, తమ ముందు హాజరుపరచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం, తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది.

## జోగి రమేష్ చెప్తేనే చేశా.!

మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు ఈ వీడియో రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది. అయితే, ఈ ఏడాది ఏప్రిల్ లో జోగి రమేష్ మళ్లీ నకిలీ మద్యం తయారు చేయమన్నారని జనార్దన్ రావు వెల్లడించారు. కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించే కుట్రతో మళ్లీ నకిలీ మద్యం తయారీ మొదలు పెట్టాలని జోగి రమేష్ నాతో చెప్పారు. ఇబ్రహీంపట్నంలో పెట్టాలని అనుకున్నా కానీ, జోగి రమేష్ ఆదేశాలతో తంబళ్లపల్లె నియోజకవర్గంలో నకిలీ మద్యం తయారీ మొదలు పెట్టాం. తంబళ్లపల్లె నుంచి ప్రారంభిస్తే ప్రభుత్వం పై బురద జల్లొచ్చని జోగి రమేష్ అన్నారు. రూమ్ అద్దెకు తీసుకొని లిక్కర్ తయారీకి అన్ని యంత్రాలు తీసుకొచ్చాం. ఆర్థిక ఇబ్బందులు నుంచి బయట పడేస్తానని జోగి రమేష్ నాకు హామీ ఇచ్చారు. అంతా రెడీ అయ్యాక నన్ను ఆఫ్రికాలో ఉన్న ఫ్రెండ్ దగ్గరకు పంపారు. జోగి రమేష్ తన మనుషుల ద్వారా లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. తద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్ర చేశాడు అని జనార్ధన్ రావు సంచలన విషయాలు బయట పెట్టారు. అంతే కాదు, టీడీపీ నేతలను సస్పెండ్ చేయడంతో జోగి రమేష్ మరో ప్లాన్ వేశారు. ఇబ్రహీంపట్నం లోనూ రైడ్ చేయిద్దామని, సరకు అక్కడికి తీసుకొచ్చిపెట్టు అని చెప్పారు. జోగి రమేష్ చెప్పినట్టే లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. అప్పుడు అక్కడకు సాక్షి మీడియా ముందే వచ్చింది, అనుకున్నది జరిగింది, ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది. నువ్వు ఇక్కడికి రావాల్సిన అవసరం లేదని జోగి రమేష్ అన్నారు. అంతా చూసుకుంటా బెయిల్ ఇప్పిస్తానని చెప్పి జోగి రమేష్ హ్యాండ్ ఇచ్చాడు. నా తమ్ముడిని కూడా నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ ఇరికించాడు. జైచంద్రా రెడ్డి కి నకిలీ మద్యంతో అసలు సంబంధం లేదు అని జనార్దన్ రావు చెప్పారు.

## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి

మొదటి పేజీ తరువాయి

ఇజ్రాయెల్ చట్టసభ కనెసెట్ ఆయనకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చింది.వచ్చే సంవత్సరం నోబెల్ శాంతి బహుమతికి ఆయన పేరును ప్రతిపాదిస్తామని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. ఇజ్రాయెల్ ప్రజాప్రతినిధులు ట్రంప్‌కు ఘన స్వాగతం పలికారు. కాల్పుల ఒప్పందం చేసినందుకు గాను లేచి నిలబడి రెండున్నర నిమిషాల పాటు చప్పట్లతో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా స్పీకర్ ఒహానా మాట్లాడుతూ, బందీల విడుదలకు ట్రంప్ కృషి చేశారని కొనియాడారు. యూదు ప్రజలు ఆయనను వేల సంవత్సరాలు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. ప్రపంచంలో శాంతిస్థాపన కోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ కంటే అర్హులు ప్రపంచంలో ఎవరూ లేరని అన్నారు.

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ, యుద్ధం ముగిసేలా గాజా ఒప్పందం చేసినందుకు ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్ తప్పకుండా నోబెల్ బహుమతి సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా, అంతకుముందు ట్రంప్, నెతన్యాహు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బంగారు పావురాన్ని ట్రంప్‌కు కానుకగా ఇచ్చారు.

## ఏపీలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు ఈ కిట్‌లతో అడ్డుకట్ట

మొదటి పేజీ తరువాయి

పౌర సరఫరాల శాఖలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం నూతన చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. బియ్యాన్ని అక్కడికక్కడే పరీక్షించి, దాని మూలాన్ని గుర్తించేలా మొబైల్ కిట్లను అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా 700 మొబైల్ కిట్లు అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. పరీక్షలో బియ్యం ఎరుపు రంగులోకి మారితే, అవి రేషన్ బియ్యంగా నిర్ధారించవచ్చని మంత్రి వివరించారు. ఈ విధానం ద్వారా పి.డి.ఎస్. బియ్యం దుర్వినియోగం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ తో సీఎం చంద్రబాబు భేటీ..

మొదటి పేజీ తరువాయి

ఆహ్వానించారు చంద్రబాబు. అలాగే, నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరుగనున్న సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు మోదీ ని ఆహ్వానించారు. మరో వైపు దల్లీలో రేపు (మంగళవారం) గూగుల్ తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకునే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు. కాగా, చారిత్రాత్మక గూగుల్ ఏఐ హబ్ కు రేపు(మంగళవారం) దిల్లీలో అవగాహన ఒప్పందం జరుగనుంది. చంద్రబాబు బ్రాండింగ్, లోకేష్ కృషితో అతిపెద్ద పెట్టుబడి ఏపీకి రానుంది. గూగుల్ రాకతో ఏఐ సిటీగా రూపాంతరం చెందనుంది విశాఖపట్నం. మంత్రి లోకేష్ అమెరికా పర్యటన లోనే సంస్థ ప్రతినిధులతో తొలి చర్చలు జరిగిన విషయం తెలిసిందే. ఈ డీల్ తో ఏపీకి భారీ ఆదాయంతోపాటు యువతకు 1.88 లక్షల ఉద్యోగ అవకాశాలని కూటమి ప్రభుత్వం కల్పించనుంది.

## జూబ్లీహిల్స్‌లో ఓట్ల గోల్‌మాల్.. ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు!

ఓట్ల చోరీపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేసిన కేటీఆర్, ఎన్నికల సంఘానికి మూడు విజ్ఞప్తులు అందజేశారు. ఓట్ల చోరీపై వెంటనే పూర్తిస్థాయి విచారణ జరగాలని, క్షేత్రస్థాయిలో కుమ్మక్కైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, నామినేషన్ ప్రక్రియ ముగిసేలోపు విచారణ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన అనంతరం కేటీఆర్ విలేకరులతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ అక్కడ ఓట్ల చోరీ అని గగ్గోలు పెడుతున్నారని, తెలంగాణలో మాత్రం వారే దొంగ ఓట్లతో గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దొంగ ఓట్లపై ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని, విచారణ కోరినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 20 వేల వరకు దొంగ ఓట్ల కోసం ప్రణాళికలు రచించిందని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో ఒక ఇంట్లో 250 ఓట్లు, మరో ఇంట్లో 180, ఇంకొక ఇంట్లో 80, మరొక ఇంట్లో 90 ఓట్లు ఉన్నాయని ఆయన అన్నారు. ఒక ఇంట్లో 24 ఓట్లు ఉన్నాయని తనిఖీకి వెళ్లినప్పుడు, వారంతా ఎవరో తనకు తెలియదని ఇంటి యజమాని చెప్పారని ఆయన పేర్కొన్నారు. అక్కడకు వెళ్లి చూస్తే అవన్నీ దొంగ ఓట్లు అని తేలిందని ఆయన అన్నారు.

# గిరిజన కార్మికుల ఆకలి బాధలు ముగ్గురు మంత్రులకు కనిపించడం లేదా...!

### జీతాలు తగ్గిస్తే గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులు పని చేస్తారా.....?

**కారం పుల్లయ్య ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి**

గిరిజన కార్మికులు చేస్తున్న 72 గంటల మహా ధర్నాకు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య సందర్శించి తమ పూర్తి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఒక నెల జీతం తగ్గిస్తే విధులకు హాజరవుతారా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గిరిజనులు ఓట్లు వేసి గెలిపించింది జీతాలు తగ్గించడానికి అని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విధానాల వల్ల గిరిజన విద్యార్థిని విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని హాస్టల్లో మూసివేసే పరిస్థితి కి కారణం ప్రభుత్వమేనని ప్రభుత్వ విధానాలతోనే ఈరోజు గిరిజన హాస్టల్లో మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యను పరిష్కరించకపోతే గిరిజన కార్మికుల అండగా గిరి సంగం వారి సమస్యను పరిష్కరించకపోతే గిరిజన కార్మికుల అండగా ఆదివాసి తెలంగాణ గిరిజన సంఘం ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

### ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని ఉదృతం......

**కొలగాని బ్రహ్మచారి సిఐటియు జిల్లా అధ్యక్షులు**

ఇన్ని రోజులుగా గిరిజన కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం గానీ ప్రభుత్వ పెద్దలు గానీ స్పందించక పోవడం దుర్మార్గమని స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి ముఖ్యమంత్రితో చర్చించి గిరిజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉదృతం చేస్తామని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొలగని బ్రహ్మచారి స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలకు మంత్రులకు ఎన్నిసార్లు దండాలు పెట్టి దరఖాస్తులు ఇచ్చిన కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని గతిలేని పరిస్థితి లోనే 72 గంటల మహా ధర్నాకు కార్మికులు దిగారని ఇకనైనా ప్రభుత్వ పెద్దలు స్పందించకపోతే జరిగే పరిణామాల కు వారే బాధ్యత వహించాలని బ్రహ్మచారి హెచ్చరించారు. హాస్టల్ డైలీ బీజ్ వర్కర్ల పోరాటానికి వివిధ ప్రజాసంఘాల నుండి మద్దతు రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. 72 గంటల్లో ప్రభుత్వం స్పందించి హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని

లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యం లో కలిసొచ్చే సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని బ్రహ్మచారి హెచ్చరించారు. ఈ 72 గంటల మహా ధర్నాలో డైలీ వేజ్ కార్మికుల జిల్లా కార్యదర్శి హీరాలాల్ నాగేశ్వర రావు మంగమ్మ మంగీలాల్ స్వామి జలంధర్ తిరుపతమ్మ ఈశ్వర్ రామ కల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం స్వామి ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన్ నాయకులు రవి గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కొంజా శ్రీను సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు భూపేందర్ నాయకులు సున్నం ప్రవీణ్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ బాబు తో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు డైలీ వేస్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా జోరు వానలో సైతం ఐటిడి ఆవరణలోనే వంటావార్పును నిర్వహించి అక్కడే భోజనాలు చేసి 72 గంటల ధర్నాను కార్మికులు కొనసాగిస్తున్నారు

## మోదీ నా మంచి మిత్రుడు.. అద్భుతంగా పనిచేస్తున్నారు

భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకెంతో మంచి స్నేహితుడని, ఆయన అద్భుతంగా పనిచేస్తున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని ముగింపు పలుకుతూ కుదిరిన చారిత్రక గాజా శాంతి ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం, ఈజిప్టులోని షర్మ్ ఎల్-షేక్‌లో సోమవారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్ ఒక గొప్ప దేశం, దానికి నా మంచి స్నేహితుడు నాయకత్వం వహిస్తున్నారు. ఆయన చాలా గొప్పగా పనిచేస్తున్నారు" అని ట్రంప్ అన్నారు.ఇటీవల ప్రధాని మోదీ, ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన కొద్ది రోజులకే ఈ ప్రశంసలు రావడం గమనార్హం. చారిత్రాత్మక గాజా శాంతి ఒప్పందం విజయవంతమైనందుకు గాను ట్రంప్‌కు మోదీ అభినందనలు తెలిపారు. ఈ విషయాన్ని గత వారం ప్రధాని మోదీ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. తమ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలో వాణిజ్య చర్చల్లో సాధించిన పురోగతి గురించి కూడా సమీక్షించినట్టు పేర్కొన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇరు నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది రెండోసారి.ఇదే సమయంలో భారత్‌కు అమెరికా కొత్త రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్ ప్రస్తుతం దేశంలో పర్యటిస్తున్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ఇప్పటికే ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సమావేశమయ్యారు. శనివారం ప్రధాని మోదీతో భేటీ అయిన సందర్భంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్‌హౌస్‌లో వారిద్దరూ సమావేశమైనప్పటి ఫొటో ఫ్రేమ్‌ను గోర్ బహుమతిగా అందించారు. ఆ ఫొటోపై "మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, మీరు చాలా గొప్పవారు!" అని ట్రంప్ స్వయంగా సంతకం చేసి రాశారు.ట్రంప్, మోదీల బలమైన నాయకత్వంలో ఇరు దేశాల మధ్య రక్షణ, వాణిజ్యం, సాంకేతికత వంటి కీలక రంగాల్లో సంబంధాలు అద్భుతంగా ఉన్నాయని గోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ట్రంప్ మోదీని గొప్ప వ్యక్తిగత మిత్రుడిగా భావిస్తారని ఆయన పేర్కొన్నారు. భారత్‌తో తమ సంబంధం రానున్న నెలల్లో మరింత బలపడుతుందని గోర్ 'ఎక్స్'లో పోస్ట్ చేయగా, ఆయన నియామకం ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్టు మోదీ బదులిచ్చారు.

## దేవాదుల నీళ్లు తుంగతుర్తికి తెస్తా .. రూ. 1000 కోట్లతో ప్రతిపాదనలు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎంపికలో కార్యకర్తల అభిప్రాయాలను తీసుకునేందుకు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లాకు ఎస్సారెస్పీ నీటిని రప్పించిన ఘనత దివంగత నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిదేనని కొనియాడారు.

వైఎస్ఆర్ పీసీసీ చీఫ్ ఉన్నప్పుడు ఆర్డీఆర్ ఆధ్వర్యంలో పార్టీ నిర్వహించిన రక్తతర్పణం కార్యక్రమంలో తాము పాల్గొన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఎస్సారెస్పీ నీటి కోసం ఆర్డీఆర్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయన్నారు. అటువంటి నేత పేరు ఎస్సారెస్పీ ఫేజ్%-%-2 కు పెట్టాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి హోదాలో తన ప్రతిపాదనకు సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారన్నారు.

దామోదర్ రెడ్డి పేరు చరిత్రలోనే నిలిచి పోయేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆయన లేనిలోటు పూడ్చలేనిదని, ఆర్డీఆర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు. సూర్యాపేట జిల్లాకు ఎస్సారెస్పీ నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. జిల్లాకు రైలు మార్గం మంజూరైందన్నారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. ఈసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రూ. 24 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్టు మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకుడు సారత్ రౌత్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పై సుప్రీంకోర్టులో.. తెలంగాణ ప్రభుత్వం రివ్యూ పిటిషన్

- మొదటి పేజి తరువాయి

కొనసాగించాలంటే, ఉత్తర్వుల తేదీ నుంచి రెండేళ్లలోపు తప్పనిసరిగా టెట్ క్వాలిఫై కావాలని గత నెల ఒకటో తారీఖున సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ప్రమోషన్లకూ టెట్ క్వాలిఫై కావాల్సిందేనని వెల్లడించింది. దీనిపై టీచర్ల సంఘాలు తీవ్రంగా అభ్యంతరం తెలిపాయి. గతంలో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం కొత్తగా విధుల్లో చేరిన వారికే టెట్ వర్తిస్తుందని, సుప్రీంకోర్టు తీర్పుతో మళ్లీ టెట్ రాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. క్రమంలోనే స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు టెట్?పై రివ్యూ పిటిషన్ వేయాలని డిసైడ్ అయ్యారు. సుప్రీంకోర్టు తీర్పుతో విధుల్లో కొనసాగాలంటే 45 వేల మంది, ప్రమోషన్లు పొందాలంటే 60 వేల మంది టీచర్లు టెట్ క్వాలిఫై కావాల్సి ఉంది.

## హైడ్రా ప్రజావాణి: రోడ్లు, పార్కుల ఆక్రమణలపై వెల్లువెత్తిన ఫిర్యాదులు

- మొదటి పేజి తరువాయి

పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వరద కాలువలు మాయం.. నీట మునుగుతున్న కాలనీలుప్రజావసరాలను ఏమాత్రం పట్టించుకోకుండా కొందరు లే ఔట్ల స్వరూపాలను మార్చేస్తున్నారు. ప్లాట్ల పక్కన ఉన్న పార్కు స్థలాలను మాయం చేయడం, డెడ్ ఎండ్ రోడ్లను కబ్జా చేయడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. చెరువులకు అనుసంధానంగా ఉన్న వరద కాలువలను మూసివేయడంతో లేదా దారి మళ్లించడంతో కాలనీలు, బస్తీలు నీట మునుగుతున్నాయని పలువురు వాపోయారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట రామచంద్రయ్య కాలనీ వాసులు తమ గోడును కమిషనర్ ముందు వెళ్లబోసుకున్నారు. చెన్నం చెరువు నుంచి రేళ్ల చెరువుకు వెళ్లే వరద కాలువను కొందరు పూడ్చివేయడంతో, తమ కాలనీ గత 8 నెలలుగా వరద నీటిలోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 ఇళ్లు నీటిలోనే ఉండటంతో, చాలామంది ఇళ్లు ఖాళీ చేసి అద్దెకు ఉంటున్నామని ఫొటోలతో సహా వివరించారు. పాత వరద కాలువను పునరుద్ధరించి తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

**ప్రభుత్వ భూములు, శ్మశానాలపైనా కన్ను**

ప్రగతినగర్ చెరువుతో పాటు అక్కడి శ్మశాన వాటికను, సర్వే నంబర్ 308లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ ప్రాంతం కూకట్‌పల్లి, నిజాంపేట మున్సిపాలిటీల సరిహద్దులో ఉండటంతో అధికారులు బాధ్యత తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇటీవలే హైడ్రా సర్వే నంబర్ 307లో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుందని, అదేవిధంగా 308లోని భూమిని కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.మరోవైపు, అమీర్‌పేట నుంచి ఎల్లారెడ్డిగూడ వెళ్లే మార్గంలో రోడ్డుపైనే ఇసుక, మట్టి, ఎరువులు రాశులుగా పోసి వ్యాపారం చేస్తున్నారని, దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ప్రశ్నించిన వారిపై దాడులకు దిగుతున్నారని, జీహెచ్‌ఎంసీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ ఫిర్యాదులన్నింటినీ పరిశీలించిన కమిషనర్ రంగనాథ్, వాటిని సంబంధిత విభాగాలకు అప్పగించి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లపై స్టేను నిలువరించండి

మొదటి పేజీ తరువాయి

పరిమితి విధిస్తున్నట్లు రాజ్యాంగంలో ఎక్కడా నిబంధనలు లేకపోయినా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోపై స్టే విధించడాన్ని తప్పుబడుతూ సర్వోన్నత న్యాయస్థానాన్ని రాష్ట్ర సర్కారు ఆశ్రయించింది. "రిజర్వేషన్లను 50 శాతానికి పరిమితం చేస్తూ రాజ్యాంగంలో ఎక్కడా పరిమితులు విధించలేదు. కేవలం సుప్రీంకోర్టు మాత్రమే దాన్నో మార్గదర్శక సూత్రంగా నిర్దేశించింది. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో అంతకుమించి రిజర్వేషన్లు కల్పించవచ్చని ఇందిరా సాహ్ని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో సుప్రీంకోర్టు చెప్పింది.రిజర్వేషన్ల అమలు కోసం ట్రిపుల్ టెస్ట్ నిర్వహించాలని వికాస్ కిషన్‌రావ్ గవ్లీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో పేర్కొంది. తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే విషయంలో ఆ ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం పాటించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎంతమేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంపై సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం నిర్వహించింది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే 2024-25లో రాష్ట్ర జనాభాలో 56.33% మంది బీసీలు ఉన్నట్లు తేలింది. 42% రిజర్వేషన్ల కల్పనకు అదే ప్రాతిపదిక. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342-ఎ(3) కింద దఖలు పడిన అధికారాలను అనుసరించి ప్రభుత్వం ఈ కసరత్తు చేసింది. ఇలాంటి కసరత్తును రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు సమర్థించింది.

సమగ్ర కుల సర్వే తర్వాత తెలంగాణ ప్రభుత్వం రిటైర్ట్ ఐఏఎస్ అధికారి వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి...

ఆ సర్వే డేటాను విశ్లేషించింది. లోతైన అధ్యయనం అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఆ కమిషన్ చేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. దాన్ని అనుసరించి తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు-2025ను శాసనసభ, శాసనమండలిలో గత మార్చి 17, 18 తేదీల్లో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ఆమోదం కోసం పంపింది.

# జన్నారంలో బీ సీ సంఘంచే రాస్తా రోకో !




**మంచిర్యాల జిల్లా అక్టోబర్ 13 ( సీ కే న్యూస్)** జాతీయ మరియు రాష్ట్ర బీ సీ సంఘాల పిలుపు ననుసరించి జన్నారం మండల బీసీ సంఘం తరఫున జాతీయ రహదారుల దిగ్బంధం కార్యక్రమంలో భాగంగా నేడు జన్నారం మండల కేంద్రములో రాస్తా రోకో నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కుల గణన చేపట్టడమూ అసెంబ్లీలో బీ సీ బిల్లు ప్రవేశపెట్టే ఆమోదించడమూ గవర్నర్ గారికి బిల్లును పంపించడం చివరికి జీ ఓ నెంబర్ 9 నీ విడుదల చేయడం జరిగినది. ఈ విషయంగా రెడ్డి జాగృతి సంఘం తరఫున గౌరవనీయ హైకోర్టులో కేసు వేయడం వలన స్టే విధించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయినాయనీ స్టే వేకేట్ చేసి 42 శాతం బీ సీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ నేడు రాస్తా రోకో నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య గారు మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ గారు, జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ గారు, మాజీ ఎంపిటిసి రాగుల శంకర్ గారు, ప్రధాన కార్యదర్శి సంద గోపాల్ గారు, మామిడి విజయ్ గారు, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి గారు, మహేంద్ర సంఘం నాయకుడు పిల్లి మల్లయ్య గారు కోడి జుట్టు రాజయ్య గారు , ఒడిపెల్లి రామన్న గారు, ఒడిపెల్లి రాజేష్ గారు, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంద్ర పురుషోత్తం గారు, పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న గారు, మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ గారు, మున్నూరు కాపు సంఘం పొనకల్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ గారు ముంజంపెల్లి సాయి గారు, కనికరపు గంగాధర్ గారు గడ్డం సత్తయ్య గారు, ఈర్ల రమేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

# టేకు చెట్లు నరికిన వ్యక్తికి రిమాండ్



**అక్టోబర్ 13( సీ కే న్యూస్)**తానిమడుగు బీట్ పరిధిలో టేకు చెట్ల నరికివేతపై వచ్చిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా, తాళ్లపేట్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్యవేక్షణలో రేంజ్ సిబ్బంది మరియు డాగ్ స్క్వాడ్ బృందం సంయుక్తంగా 394వ కంపార్ట్‌మెంట్‌లో తనిఖీలు నిర్వహించారు.

తనిఖీల సందర్భంగా అక్కడ నరికిన టేకు చెట్ల వద్ద లభించిన ఆధారాలను డాగ్ హంటర్‌కు వాసన చూపించగా, సుమారు 4 కిలోమీటర్ల దూరం వరకు ట్రాక్ చేస్తూ తానిమడుగు గ్రామంలోని పెందుర్ రాజేష్ అనే వ్యక్తి ఇంటివరకు చేరింది. ఆ ఇంటి వద్ద కూడా టేకు కలప లభించింది.

దీనితో రాజేష్‌ను అదుపులోకి తీసుకుని విచారణ జరపగా, ఆయన నేరాన్ని అంగీకరించాడు. అనంతరం సంబంధిత కేసు నమోదు చేసి, నిందితుడిని లక్సెట్టిపేట్ కోర్టులో హాజరు పరచగా, గౌరవ మేజిస్ట్రేట్ గారు 12 రోజుల రిమాండ్ విధించారు.?

# అకాల వర్షంతో తడిసి ముద్దయిన పత్తి, మరియు వరి ధాన్యం లబోదిబో మంటున్న రైతన్నలు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 13.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గోపరాజుపల్లి ఆరూరు, మల్లె పెల్లి, నాగారం సంగం, దాసిరెడ్డిగూడెం గ్రామాలలో రాత్రి రెండు గంటల 30 నిమిషాల నుండి భారీ వర్షం కురవడంతో రైతన్నలు అకాల వర్షానికి వరి ధాన్యం పత్తి,చాలా నష్టపోయినమని ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంగం గ్రామం నుండి మీడియాతో మాట్లాడుతూ.

వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వర్షానికి ధాన్యం తడవడంతో తీవ్ర ఆవేదం వ్యక్త పరిచినారు.

పత్తి సాగు చేసిన రైతులను అకాల వర్షాలు నిండా ముంచాయని ఆగకుండా కురుస్తున్న వానలతో పత్తి కాయలు నల్లగా మారగా లోపలి దూది ఎరుపు నలుపు రంగులోకి మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇటీవల కురిసిన వర్షాలతో కాయల్లోని గింజల నుంచి మొలకలు వస్తుండటం దూది ఎరుపు నలుపు రంగులోకి మారుతుండడంతో ఆందోళనకు గురైతున్నారని, కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసినారు .

# అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

- **విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), అక్టోబర్ 13,** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో సోమవారం పాత కొత్తగూడెం ప్రాంతంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, వసతులు, మధ్యాహ్న భోజన వంటశాల, శానిటేషన్ వ్యవస్థలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

మధ్యాహ్న భోజన వంటశాలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత, శుభ్రత, మరియు మెనూ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ముఖ్యమైన పాత్ర వహిస్తున్నందున, ప్రతి రోజూ నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సూచించారు. గుడ్లు, కూరగాయలు, పాలు వంటి పోషక పదార్థాలను తప్పక భోజనంలో చేర్చాలని ఆదేశించారు.

కలెక్టర్ గుడ్లు వండుతున్నారా? అని ప్రశ్నించినప్పుడు సిబ్బంది, టెండర్ సంస్థ నుండి సరఫరా లభించలేదని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లావ్యాప్తంగా ఉన్న యూఆర్‌ఎస్ ( యుఆర్‌ఎస్ ) మరియు కేజీబీవీఎస్ ( కేజీబీవీఎస్ ) పాఠశాలల్లో కూడా ఇటువంటి సమస్యలు ఉన్నాయో గుర్తించి, తక్షణమే నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆహార సరఫరాలో ఎటువంటి అంతరాయం రాకుండా నాణ్యతతో కొనసాగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

పాఠశాల పరిధిలోని మరుగుదొడ్లు, స్నానగదులు, హాస్టల్ గదులను కలెక్టర్ పరిశీలించారు. కొన్ని సెప్టిక్ ట్యాంకులు బ్లాక్ అయ్యి ఉన్నాయని సిబ్బంది తెలియజేశారు. వీటి మరమ్మతులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ద్వారా వెంటనే చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను శుభ్రపరచి, దోమల పెరుగుదలను నివారించడానికి సమయానుకూల చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యార్థుల హాజరు, పాఠశాల విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా తెలుసుకున్నారు. గత సంవత్సరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసినట్లు, ఈ సంవత్సరం కూడా అదే విధంగా పంపిణీ చేయనున్నట్లు అధికారులు వివరించారు.

పాఠశాల భవనం విద్యార్థుల సంఖ్యకు తగినంత కాకపోవడం అంశాన్ని సిబ్బంది వెల్లడించారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా చూడటం మన అందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైతే పాఠశాలను నూతన భవనంలోకి మార్చడం లేదా కొత్త ప్రదేశంలో కొత్త భవనం నిర్మించడం కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

పాఠశాల పరిశుభ్రతను మెరుగుపరచడానికి ఎలక్ట్రికల్ క్లీనింగ్ మెషిన్‌ను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, నేర్చుకునే ఉత్సాహానికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. పాఠశాల పరిశుభ్రతలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని బలంగా సూచించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సెక్టోరియల్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, ఏఈ రాజమౌళి, పాఠశాల ప్రత్యేక అధికారి రాంబాయి, బోధన సిబ్బంది మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

**అక్టోబర్ 13 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**

కంగ్టి మండలం దేగుల్వాడి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. త్రాగునీటి కోసం గ్రామంలో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. వీధి దీపాలు లేక రాత్రిపూట వీధుల్లో తిరిగేందుకు ఇబ్బందిగా ఉందని అన్నారు. గ్రామ కార్యదర్శికి సంప్రదిస్తే నిధులు లేవు అని అంటున్నారని అన్నారు. అధికారులు స్పందించి నీటి కొరత వీధి దీపాల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు





# ఎంఐఎం జిల్లా ఇన్‌చార్జిను కలిసిన నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్ .



**సెప్టెంబర్ 13 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**

ఎంఐఎం పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి, కర్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్‌ను ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయం, దారుస్సలాంలో నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలసి నారాయణఖేడ్ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ నారాయణఖేడ్‌లో ఎంఐఎం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ,అభ్యర్థుల ఎంపిక చర్చ జరిగింది అని, ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంఐఎం సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి, కర్వాన్ శాసనసభ్యులు కౌసర్ మొహియుద్దీన్ సూచిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నేతలను సిద్ధం చేసేందుకు, అలాగే నారాయణఖేడ్‌లో ఉన్న మైనార్టీ సమస్యలపై త్వరలో నారాయణఖేడ్ పర్యటనకు జిల్లా ఇన్‌ఛార్జ్ నారాయణఖేడ్‌కు రానున్నారు అని మోహీద్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజేద్, శైక్ సిరాజ్ శైక్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసి ముద్దయిన పత్తి, మరియు వరి ధాన్యం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గోపరాజుపల్లి ఆరూరు, మల్లె పెల్లి, నాగారం సంగం, దాసిరెడ్డిగూడెం గ్రామాలలో రాత్రి రెండు

- **వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి.**
- **బీసీ సంఘం మండల నాయకులు కూనపురి శంకర్**

గంటల 30 నిమిషాల నుండి భారీ వర్షం కురవడంతో రైతన్నలు అకాల వర్షానికి వరి ధాన్యం పత్తి,చాలా నష్టపోయినమని ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలని, బీసీ సంఘం మండల నాయకులు కూనపురి శంకర్ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ.

వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వర్షానికి ధాన్యం తడవడంతో తీవ్ర ఆవేదం వ్యక్త పరిచినారు. పత్తి సాగు చేసిన రైతులను అకాల వర్షాలు నిండా ముంచాయని ఆగకుండా కురుస్తున్న వానలతో పత్తి కాయలు నల్లగా మారగా లోపలి దూది ఎరుపు నలుపు రంగులోకి మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇటీవల కురిసిన వర్షాలతో కాయల్లోని గింజల నుంచి మొలకలు వస్తుండటం దూది ఎరుపు నలుపు రంగులోకి మారుతుండడంతో ఆందోళనకు గురైతున్నారని, కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసినారు .

# చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి జైలు శిక్ష.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), అక్టోబర్ 13,** చనిపోయిన చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ, కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ సోమవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం... చంద్రుగొండ మండలం అబ్బిపోవడం బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నంబర్ 35 (బి%-%2) ప్రాంతంలో 2016 జూలై 3న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. రమేష్‌బాబు వ్యక్తిగత సమాచారం ఆధారంగా తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఆ సమయం లో అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి మృతదేహం కనబడింది. దానికి గోర్లు కోసి తీసుకెళ్లినట్లు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు సమీప ప్రాంతంలో వెతికినప్పుడు మరో చిరుత పులి కూడా మృతదేహంగా కనుగొన్నారు. ఈ ఘటనపై రామవరం రేంజ్ ఆఫీసర్ జి. మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ముద్దాయిలు రెండు మేకలు కనబడకపోవడం తో అడవిలో వెతుకుతూ, చిరుత పులులు వాటిని చంపేశాయని భావించి, మోనోక్రోటో ఫాస్ అనే విషమందును మేకల పై ప్రయోగించినట్లు తేలింది. ఆ మేకలను తిన్న రెండు చిరుత పులులు చనిపోయాయి. తదుపరి దర్యాప్తులో మొదటి చిరుత పులి యొక్క నాలుగు కాళ్ల గోర్లు మరకల లక్ష్మారెడ్డి వద్ద నుండి రికవరీ చేశారు. ఈ కేసులో అబ్బుగూడెం గ్రామానికి చెందిన భూష సత్యం, పోతిని మంగయ్య, బుస హనుమంతరావు, కర్రీ ఆశయ, మరకల లక్ష్మారెడ్డి, మిడియా లక్ష్మయ్యలపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో మిడియా లక్ష్మయ్య మరణించగా, మిగతా ఐదుగురిపై నేరం రుజువు కాలేదు. అయితే, మరకల లక్ష్మారెడ్డి నేరం చేసినట్లు రుజువడంతో ఆయనకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ న్యాయ మూర్తి తీర్పు చెప్పారు.

కేసులో ప్రాసిక్యూషన్ తరఫున నాగలక్ష్మి ,విశ్వశాంతి లు వాదనలు వినిపించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పనాలు సహకరించారు.




# ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి %హా+ఖీ% హ్యాండ్ బాల్ లో సత్తా చాటిన ఖేడ్ మైనారిటీ గురుకుల విద్యార్థులు



**అక్టోబర్ 13 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మైదానంలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా %హా+ఖీ% హ్యాండ్ బాల్ క్రీడల్లో ఖేడ్ పట్టణం లోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్-19 విభాగంలో నలుగురు విద్యార్థులు ( ఇర్ఫాన్, శానవాజ్, ఆజన్, ఫయాజ్) ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్టు జిల్లా కళాశాలల %హా+ఖీ% ప్రధాన కార్యదర్శి గణపతి, ధన్ రాజ్ తెలిపారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పి.ఇ.టి, పి.డి లు మరియు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# గిరిజన కార్మికుల ఆకలి బాధలు ముగ్గురు మంత్రులకు కనిపించడం లేదా.......!

- గిరిజన హాస్టల్ కార్మికుల నోటికాడి బువ్వ గుంజుకుంటున్న కాంగ్రెస్ సర్కార్.....
- గిరిజన హాస్టల్స్ మూసివేసే పరిస్థితి వచ్చిన స్పందించని ప్రభుత్వం......
- డైలీ వేజ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు....
- ఐ టి డి ఏ ముందు గిరిజన కార్మికుల 72 మహాధర్నా......
- భారీగా తరలి వచ్చిన డైలీ ఇమేజ్ అవుట్సోర్సింగ్ కార్మికులు.....
- గిరిజన కార్మికులకు ప్రజాసంఘాల నుండి పెరుగుతున్న మద్దతు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 13,** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోవున్న ముగ్గురు మంత్రులకు గిరిజన విద్యార్థులకు వండిపెట్టే హాస్టల్ కార్మికుల ఆకలి బాధలు కనిపించడం లేదని, గిరిజన కార్మికుల నోటికాడి బువ్వను కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటుందని ఓట్లేసి గెలిపించిన పాపానికి జీతాలు తగ్గిస్తారా అని డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు ప్రశ్నించారు.డైలి వేజ్వర్కర్ల కు టైమ్ స్కేల్ ఇవ్వాలని అప్పటి వరకు కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని ,ఔట్ సోర్సింగ్ వర్కర్లకు జీవో 60 ప్రకారం 15600/- ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలతో పాటు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 32 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వ గిరిజన హాస్టల్ డైలీ వేజ్ కార్మికులు సోమవారం భద్రాచలం ఐటిడిఏ ముందు 72 గంటల మహా ధర్నాను ప్రారంభించారు. ఉదయం నుండి కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వందల సంఖ్యలో కార్మికులు తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాన్ని విరమించేది లేదని ఐటిడిఏ ఎదుచబైటాయించారు. స్థానిక గిరిజన ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి తో మాట్లాడి గిరిజన కార్మికులకు పాత జీతాలను చెల్లించాలని.డిమాండ్చేశారు. 72 గంటల ధర్నా సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ గిరిజన కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని చదువుకోవాల్సిన విద్యార్థులు పోయి దగ్గర మగ్గిపోతుంటే విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు క్లీనింగ్ పనులు చేస్తున్నారని ఈ దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఒక్కొక్క కార్మికుడు నెలకు 16 వేల రూపాయల నష్ట పోయాడని అవుట్ సోర్సింగ్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ఐటిడిఏ పరిధిలో ఒక్కో ఐటిడిఏ కి ఒక్కో విధానాన్ని కొనసాగిస్తూ కార్మికుల పొట్టను కొట్టడం సరైనది కాదని మధు ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు గాని ప్రభుత్వ ఉద్యోగులకు గాని జీతాలు తగ్గిస్తే పనిచేస్తారా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. లక్షల్లో జీతాలు తీసుకుంటున్న ప్రజాప్రతినిధులకు కార్మికుల ఆకలి బాధలు కనిపించడం లేదా అనిప్రశ్నించారు.

**జీతాలు తగ్గిస్తే గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులు పని చేస్తారా.....?**

కారం పుల్లయ్య ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి

గిరిజన కార్మికులు చేస్తున్న 72 గంటల మహా ధర్నాకు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య సందర్శించి తమ పూర్తి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఒక నెల జీతం తగ్గిస్తే విధులకు హాజరవుతారా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గిరిజనులు ఓట్లు వేసి గెలిపించింది జీతాలు తగ్గించడానికి అని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విధానాల వల్ల గిరిజన విద్యార్థిని విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని హాస్టల్లో మూసివేసే పరిస్థితి కి కారణం ప్రభుత్వమేనని ప్రభుత్వ విధానాలతోనే ఈరోజు గిరిజన హాస్టల్లో మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యను పరిష్కరించకపోతే గిరిజన కార్మికుల అండగా గిరి సంగం వారి సమస్యను పరిష్కరించకపోతే గిరిజన కార్మికుల అండగా ఆదివాసి తెలంగాణ గిరిజన సంఘం ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

**ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని ఉదృతం......**

కొలగాని బ్రహ్మాచారి సిఐటియు జిల్లా అధ్యక్షులు

ఇన్ని రోజులుగా గిరిజన కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం గానీ ప్రభుత్వ పెద్దలు గానీ స్పందించక పోవడం దుర్మార్గమని స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి ముఖ్యమంత్రితో చర్చించి గిరిజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉదృతం చేస్తామని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొలగని బ్రహ్మాచారి స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలకు మంత్రులకు ఎన్నిసార్లు దండాలు పెట్టి దరఖాస్తులు ఇచ్చిన కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని గతిలేని పరిస్థితి లోనే 72 గంటల మహా ధర్నాకు కార్మికులు దిగారని ఇకనైనా ప్రభుత్వ పెద్దలు స్పందించకపోతే జరిగే పరిణామాల కు వారే బాధ్యత వహించాలని బ్రహ్మాచారి హెచ్చరించారు. హాస్టల్ డైలీ బీజ్ వర్కర్ల పోరాటానికి వివిధ ప్రజాసంఘాల నుండి మద్దతు రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. 72 గంటల్లో ప్రభుత్వం స్పందించి హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యం లో కలిసొచ్చే సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని బ్రహ్మాచారి హెచ్చరించారు. ఈ 72 గంటల మహా ధర్నాలో డైలీ వేజ్ కార్మికుల జిల్లా కార్యదర్శి హీరాలాల్ నాగేశ్వర రావు మంగమ్మ మంగీలాల్ స్వామి జలంధర్ తిరుపతమ్మ ఈశ్వర్ రామ కల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం స్వామి ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన్ నాయకులు రవి గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కొంజా శ్రీను సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు భూపేందర్ నాయకులు సున్నం ప్రవీణ్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ బాబు తో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు డైలీ వేస్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా జోరు వానలో సైతం ఐటిడి ఆవరణలోనే వంటావార్పును నిర్వహించి అక్కడే భోజనాలు చేసి 72 గంటల ధర్నాను కార్మికులు కొనసాగిస్తున్నారు

# ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో మాగి ముఖేష్ కు ఘన సన్మానం.

- మండల స్థాయిలో అన్యాయాన్ని అరికట్టే విధంగా పనిచేస్తా -సమాచార హక్కు చట్టం సాధన కమిటీ బోనకల్ ఇంచార్జ్.





**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి** :హైదరాబాద్ రవీంద్రభారతి లో నిన్న ఆదివారం జరిగిన సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిషనర్ పి.వి శ్రీనివాసరావు మరియు ఆర్టిఐ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ చేతుల మీదగా మాగి ముఖేష్ కు ఘన సన్మానం జరిగింది.ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం అధ్యక్షుడు మాగి ముఖేష్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ అధికారులకు ఎవరైనా అన్యాయం జరిగిందని తెలిసినచో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం తెలుసుకొని వారికి న్యాయం జరిగే విధంగా పనిచేస్తానని అన్నారు. మండల స్థాయిలో అన్యాయాన్ని అరికట్టే విధంగా ఆర్టీఐ ని ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని సామాన్యులకు ఆర్టిఐ గురించి పూర్తిగా అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షులు చంటి తదితరులు పాల్గొన్నారు

# దేశి శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది ఇన్ పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల అందజేత.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 13,** చుంచుపల్లి రైతు వేదిక లో సోమవారం దేశీ (డి ఏ ఈ ఎస్ ఐ ) కోర్సు పూర్తి చేసిన 40 మంది ఇన్పుట్ డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు డిప్లొమా సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులను అభినందిస్తూ, ఇప్పటి నుండి మీరు పారా ఎక్స్టెన్షన్ ( పర ఎక్స్టెన్షన్) ప్రొఫెషనల్స్ గా పిలవబడతారు అని అన్నారు. రైతులకు సకాలంలో సాంకేతిక సహాయం అందిస్తూ, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను గుణాత్మకంగా అవగాహన చేసుకొని, పంటల మార్పిడి, ఆయిల్ పామ్,మునగ సాగు, వ్యవసాయ భూములలో సేంద్రీయ కర్బనము పెంపొందించడం ద్వారా రైతులకు లాభదాయకంగా మార్పులు చేయాలి అని పేర్కొన్నారు. బి. సరిత్, ఆత్మ డిపిడి మాట్లాడుతూ రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక మందులను తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులను ప్రేరేపించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. డాక్టర్ సుధాకర్, కొత్తగూడెం ఏ డి ఏ మాట్లాడుతూ, యూరియా ఎరువుకు బదులుగా కొంత శాతం నానోయూరియాను వాడకాన్ని సూచించారు. జిల్లా ఎరువుల డీలర్ల ప్రెసిడెంట్ సోమసుందరం, ఇన్పుట్ డీలర్లు తమ వ్యాపారంతోపాటు వ్యవసాయ రంగంలో సాంకేతిక మార్పులను రైతులకు చేరవేసి అధిక దిగుబడుల వైపు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని తెలిపారు.

ఫెసిలిటేటర్ జె. డేవిడ్ జయపాల్ రావు మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయం మరియు అనుబంధ శాఖలైన ఉద్యాన, పాడి పరిశ్రమలు మరియు చెరువుల పెంపకం పై అవగాహన కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో గ్రిగోల్డ్ సర్టిఫికెట్ పొందినవారు: భీమ్ రెడ్డి సత్యదారాయణ రెడ్డి, రాజపురంబీ

సిల్వర్ సర్టిఫికెట్ పొందినవారు: తన్నీరు రాంబాబు, గోపల్లిబీ బ్రాంగ్ సర్టిఫికెట్ పొందినవారు: పొన్నోజు ప్రేమాచారి, లేదులపల్లి. సర్టిఫికెట్ పొందిన వారిని జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబు మెడల్స్ మరియు శాలువలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, పారువుల డీలర్ల సంఘం కోశాధికారి, ప్రసాద్ , ఎరువుల డీలర్ల సంఘం అధ్యక్షులు, రంజిత్ మరియు టీ.ఎన్. 2675 డీలర్లు పాల్గొన్నారు.

# 499 కేజీల ప్రభుత్వ నిషేదిత గంజాయి స్వాధీనం...






## 2 కోట్ల 50 లక్షల విలువగల ప్రభుత్వ నిషేదిత గంజాయి స్వాధీనం...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 13,** సుజాతనగర్ పోలీస్ స్టేషన్ మహారాష్ట్ర మరియు కర్ణాటక చెందిన ఇద్దరు వ్యక్తులు లారీ కంటైనర్లో ప్రభుత్వ నిషేదిత గంజాయిని భద్రాచలం నుండి కొత్తగూడెం ఖమ్మం మీదుగా రాజస్థాన్లోని జైపూర్ కి అక్షమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సి సి డి పోలీసులు, సుజాతనగర్ ఎస్సై రమాదేవి తన సిబ్బందితో కలిసి సంయుక్తంగా సుజాతనగర్ మండలం, వేపలగడ్డ గ్రామంలో ఉన్న అన్నపూర్ణ బేకరీ వద్ద వాహన తనిఖీలు చేపట్టగా కే ఏ 03 బి ఏ 6754 అను నంబరు గల ఒక అశోక్ లేలాండ్ లారీ కంటైనర్ కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా వస్తుండగా పోలీస్ వాడు ఆదివారం అట్టి కంటైనర్ లారీని ఆపి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కంటైనర్ ను తనిఖీ చేయగా అందులో 56 ప్రభుత్వ నిషేదిత గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. 36 ప్యాకెట్లలో సుమారుగా 2,50, 00,000/- రూపాయల విలువ గట 499 కేజీల ప్రభుత్వ నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకోవడమైనది. పట్టుబడిన ఇద్దరు నిందితుల తో పాటు ఇట్టి గంజాయిని విక్రయించిన మరియు కొనుగోలు చేసిన వ్యక్తుల పై కూడా కేసు నమోదు చేశారు.

**అరెస్ట్ చేసిన ముద్దాయిల వివరములు**

ఏ-1). జరదేశ్ దయారాం పాటిల్, తండ్రి పేరు: దయారాం పాటిల్ (లేట్) వయస్సు: 37 సం" , వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: దూలే రోడ్, పున్నీ పెట్రోల్ పంపి వద్ద, మాధవ్ నగర్, బాలిస్తావ్, జల్గావ్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం, (గంజాయిని రవాణా చేయడంలో సహకరిస్తున్న వ్యక్తి), ఏ-2), సంజు కుమార్( జ, సంజీవ్) తండ్రి పేరు: శామన్న ( శామారావు,) వయస్సు: 49 సంవత్సరాలు, నివాసం : ఏ-13, పాత కెనరా బ్యాంక్ సమీపంలో, కుష్నూర్ దావా గ్రామం, కమలానగర్ తాలూకా, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం, పిన్ కోడ్: ( కంటైనర్ లారీ ఓనర్ మరియు డ్రైవర్ )

**పరారిలో ఉన్న ముద్దాయిల వివరములు:**

ఏ-3). అమిత్ రోహిదాస్ పాటిల్ తండ్రి రోహిదాస్ నివాసం: మాలిగావ్ రోడ్, చాలిస్తావ్, జిల్లావ్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం (గంజాయిని కొనుగోలు చేసే రవాణా చేయిస్తున్న వ్యక్తి)

ఏ-4), వారి నివాసం జైపూర్,ఒడిస్సా రాష్ట్రం (గంజుయిని అమ్మిన వ్యక్తి)

**విచారణలో తెలిసిన విషయాలు:**

ఏ-1) జగదేశ్ దయారాం పాటిల్ మరియు ఏ-3) అమిత్ రోహిదాస్ పోటిల్ ఆర్ డి ఓ మార్గాన్ రోడ్, చాలిస్గావ్, జిల్లావ్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం, కలిసి ఒడిస్సా లోని జైపూర్ కు చెందిన . ఏ-4) వారి వద్ద ఆంధ్రప్రదేశ్ నెల్లిపాక దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతం లో ప్రభుత్వ నిషేదిత గంజాయిని కొనుగోలు చేసి అట్టి గంజాయిని కర్ణాటకకు చెందిన ఏ-2) సంజు కుమార్ సంజు సెంటివ్ కు చెందిన కంబైనర్ లారీలో లోడ్ చేసుకొని రాజస్థాన్లోని జైపూర్ కు ఏ-1) జగదీశ్ దయారాం పాటిల్ ఏ-2) సంజు కుమార్ సంజు సంజీవ్ లు తరలిస్తుండగా లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు ఏ-1) జగదీశ్ దయారాం పాటిల్ మరియు ఏ-2) సంజు కుమార్ ( సంజు, సంజీన్) లను పట్టుకుని ఆ కంటైనర్ లో ఉన్న 96 ఎండు గంజాయి పాకెట్స్ లను, రెండు శ్రీ పాడి మొబైల్ ఫోన్స్ ను, గంజాయి తరలించుట కు ఉపయోగించిన కంటైనర్ లారీని స్వాదీనం చేసుకోని అట్టి ఇద్దరు వ్యక్తులను ఆదుపు లోకి తీసుకున్నారు. కంటైనర్ ఓనర్ మరియు డ్రైవరు అయిన ఏ-2) సంజు కుమార్ ఇట్టి పట్టుబడిన గంజాయిని రవాణా చేయుటకు గాను ఏ-3) అమిత్ రోహిదాస్ పాటిల్ తో 4.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని 1.5 లక్షలను అడ్వాన్స్ గా తీసుకున్నాడు. ఏ-1) బగదీశ్ దయారాం పాటిల్ ఆది విధంగా 3) అమిత్ రోహిదాస్ పాటిల్ తో గంజాయి ని కొని రవాణా చేయుటకు సహకరించడాని కి 50,000 రూ " గాను ఒప్పందం చేసుకున్నాడు.

ఇదే విధంగా గతంలో 2024 ఏప్రిల్ నెలలో ఏ-1) జగదీష్ దయారామ్ పాటిల్ మరొక ఇద్దరు వ్యక్తుల తో కలిసి కారులో 6 కేజీల గంజాయి తీసుకొని వెళుతుండగా పాడేరు పోలీస్ వారు పట్టుకొని అరెస్ట్ చేసారు. 2024 సంవత్సరం డిసెంబర్ నెలలో ఏ-2) సంజు కుమార్ సంజు ( సంజీవ్), ఇద్దరు వ్యక్తులతో కలిసి గంజాయి రవాణా చేస్తుండగా బీదర్ జిల్లా ఔంద్ పోలీసు వాళ్ళు పట్టుకుని గంజాయి కేసు నమోదు చేసి అరెస్ట్ చేసారు. ఈ విదంగా పట్టు బడిన వ్యక్తులకు చాలా కాలం నుండి గంజాయి బిజినెస్ చేస్తున్నారు. గంజుయి కొని రాజస్తాన్ లోని జైపూర్ కు రవాణ చేసిస్తున్న మహారాష్ట్ర కు చెందిన ఏ- 3) అమిత్ రోహిదాస్ పాటిల్, గంజాయి ని అమ్మిన ఓడిస్సా కు చెందిన ఏ-4) హరి పరారీలో ఉన్నారు.

**స్వాదీనం చేసుకున్న సొత్తు వివరములు:**

96 ప్యాకెట్లలో సుమారుగా 2,50,00,000/- రూపాయల విలువ గల 499 కేజీల ప్రభుత్వ నిషేదిత గంజాయిని కే ఏ 38 ఏ 6754 అను నెంబరు గల అశోక్ లేలాండ్ కంటైనర్ లారీ, రెండు సెల్ఫోన్లను స్వాదీనం చేసుకోవడమైనది.

గంజాయిని, నేరస్తులను పట్టుకోవడం లో సహకరించిన సిసిఎస్ సీఐ రమాకాంత్ ని, ఎస్సైలు ప్రవీణ్, రామారావు వారి సిబ్బందిని, సుజాతనగర్ ఎస్సై రమాదేవిని వారి సిబ్బందిని ఈ కేసు విచారణాధికారి సిఐ ఆర్. వెంకటేశ్వర్లుని, వారి సిబ్బందిని కేసు పర్యవేక్షణ అధికారి డి.ఎస్.పి - కొత్తగుడెం ని ఎస్ పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కొత్తగూడెంకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి సంబంధించిన పనులు సకాలంలో పూర్తి చేయాలి....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 13,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి సంబంధించి తాత్కాలిక తరగతి గదులకై కేటాయించబడిన భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. పాత కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద ఖని లో గల భవన సముదాయాన్ని పరిశీలించి కేంద్రీయ విద్యాలయ సంఘటన్ వారు సూచించిన సూచనలకు అనుగుణంగా మార్పులు చేయుటకు ప్రతిపాదనలు రూపొందించి అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పనులు త్వరితగతిన పూర్తయి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం కల్లా కేంద్రీయ విద్యాలయం తరగతిలు ప్రారంభించేటట్లుగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగ అధికారి రాజగోపాల్ పాల్గొన్నారు. అనంతరం పక్కనే గల పట్టణ గురుకుల పాఠశాల (బాలురు) సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడి పిల్లలకు ఏమైనా అవసరాలు ఉంటే తనకు తెలియజేయాలని స్పెషల్ ఆఫీసర్ ను ఆదేశించారు.



## మౌలిక వసతుల కల్పనపై కూనంనేని ప్రత్యేక దృష్టి

- మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణాలకు రూ.20 లక్షలు మంజూరు
- సుజాతనగర్ కేంద్రంలో చేపట్టనున్న నిర్మాణాలు
- ఎమ్మెల్యే కూనంనేని



సీకే న్యూస్ ప్రతినిధి బాదావత్ హాథిరామ్ నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం/సుజాతనగర్ : నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన కనీస మౌలికవసతుల కల్పనపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతుండగా, అనేక అభివృద్ధిపనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా సుజాతనగర్ మండల కేంద్రంలో మరుగుదొడ్లు, బస్ షెల్టర్, వేపలగడ్డలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 10లక్షలు, సుజాతనగర్ మండల కేంద్రం, వేపలగడ్డ గ్రామ సెంటర్లో బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి వివక్ష ఉండబోదని, నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన అవసరాలు గుర్తించి ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందించామని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

## భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి గారి మీద దాడి చేయడం అంటే న్యాయవ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే..




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 13.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి గారి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నల్లజెండాలతో నిరసన ప్రదర్శనను చేయడం జరిగిందిలి...

కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతు రావు సార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది..

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన %వీ౯ూూ,మీ౯ూ ఎ౯ూూ% అనుబంధ సంఘాల తో నల్ల జెండాలతో మహాధర్నా నిర్వహించడం జరిగింది .

ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి గారి మీద సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని, ఈ ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ,

దళితుడు సుప్రీంకోర్టు %జజీ×% అయినందుకు ఒర్వలేని కొన్ని దుర్మార్గపు శక్తులు,

న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడిగా, అత్యున్నతమైన స్థానంలో కూర్చున్న కూడా మా ఆత్మగౌరవం మీద చేస్తున్న దాడిగా భావిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మహేందర్ మాదిగ ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాది గా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ దానయ్య మాదిగ బోయ లింగస్వామి మాదిగ మైలారం జంగయ్య మాదిగ కందుల నరసింహ బండారి శివశంకర్ కోళ్ల జాంగిర్ కందుల నరసింహ ఎంపిటిసి రామస్వామి బుర్ర నరసింహ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

## బ్యాక్టీరియా ఎండకు తెగులు ఆశించిన వరి పొలాలు పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి మానస



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి :ఈరోజు చింతకాని మండలంలోని గాంధీనగర్ మరియు పందిలపల్లి గ్రామాలలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి సోములపల్లి మానస పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ,

ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ సూచించారు. ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు. అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ,ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును ఎకరానికి 15-20 కిలోలు వేయాలనీ, పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ ,ఈవిధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిలపల్లి ఏఈఓ కార్తీక్ మరియు రైతులు పాల్గొన్నారు.


# సిరిమాన్ కెమికల్ కంపెనీ వలన నష్టపోతున్న లాలం అప్పలనాయుడు ను ప్రభుత్వం ఆదుకోవాలి.

**రాంబిల్లి మండలం (పబ్లిక్ వ్యూ) అక్టోబర్ 13:**లాలం కోడూరు పంచాయతీ శివారు, చాటమెట్ట రెవెన్యూలో గత 50 సంవత్సరాలుగా సాగులో ఉన్న మా పంట భూమిలో సన్నివేరా కంపెనీ ప్రక్కన, సిరిమాను కెమికల్ కంపెనీ యాజమాన్యం కోసం లాలం అప్పలనాయుడు భూమిలో, రైతు పర్మిషన్ లేకుండా, రైతుకు ఎటువంటి సమాచారం లేకుండా దౌర్జన్యంగా రోడ్డు వేస్తున్నారని, మండల రెవెన్యూ అధికారి దగ్గర నుండి, జిల్లా కలెక్టర్ గారి వరకు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ గారి వరకు, స్థానిక పోలీసువారికి మా సమస్య చెప్పుకున్న పరిష్కరించకపోవడంతో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించామని అప్పలనాయుడు ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, రైతుకు న్యాయం చేసిన తర్వాతనే ఎటువంటి పనులునైనా చేపట్టాలని కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ లాలం అప్పలనాయుడుతో సంప్రదించకుండా, ఆ రైతు యొక్క సమస్య పరిష్కరించకుండా, ప్రైవేటు కంపెనీ ప్రయోజనాల కోసం, ఆ ప్రాంతం మొత్తాన్ని విసతుల్యం చేసి ఒక కెమికల్ కంపెనీ కోసం అధికారులు వత్తాసు పలకడం న్యాయమేనా అని ఎస్ ఈ జెడ్ నిర్వాసితుల సంఘం నాయకులు జి దేవుడు నాయుడు ఈ సందర్భంగా జిల్లా అధికారులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం, రైతుకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఇచ్చిన తరువాతనే ఎటువంటి పనులునైనా చేపట్టాలని, అటువంటిది సాగులో ఉన్న రైతులు వద్దకు, పోలీసులను పంపించి కంపెనీ యాజమాన్యాలు, స్థానిక నాయకులు కొమ్ముక్కై రైతులపై దౌర్జన్యం చేస్తున్నారని, రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇది అత్యంత దుర్మార్గమన్నారు. మరోపక్క రాష్ట్రం ఉన్నత న్యాయస్థానంలో ఈ కేసు విచారణలో ఉండగా కోర్టు ఆర్డర్ ను బేఖాతరు చేస్తూ, ప్రభుత్వ సెలవు దినాల్లో దౌర్జన్యంగా అర్ధరాత్రి పూట పంట భూముల్లో ప్రైవేటు కంపెనీలకు అనుకూలంగా రోడ్లు వేయడం అంటే నిర్వాసితులను మోసం చేయడమే అవుతుందని దేవుడు నాయుడు మండిపడ్డారు. జిల్లా అధికారులు, ప్రభుత్వం ఇప్పటికైనా ఈ రైతుకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుకు మద్దతుగా వై రాము, సిహెచ్ సిహెచ్ ఇ ల్లనాయుడుఎల్లనాయుడు, సిహెచ్ కాసుబాబు, అప్పారావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం, పత్తి ధాన్యం అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహా ముదిరాజ్ సంఘం గ్రామం .



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 13.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గోపరాజుపల్లి ఆరూరు, మల్లె పెల్లి, నాగారం సంగం, దాసిరెడ్డిగూడెం గ్రామాలలో రాత్రి రెండు గంటల 30 నిమిషాల నుండి భారీ వర్షం కురవడంతో రైతన్నలు అకాల వర్షానికి వరి ధాన్యం పత్తి,చాలా నష్టపోయినమని ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహా ముదిరాజ్ సంగం గ్రామం నుండి మీడియాతో మాట్లాడుతూ.

వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వర్షానికి ధాన్యం తడవడంతో తీవ్ర ఆవేదం వ్యక్త పరిచినారు. పత్తి సాగు చేసిన రైతులను అకాల వర్షాలు నిండా ముంచాయని ఆగకుండా కురుస్తున్న వానలతో పత్తి కాయలు నల్లగా మారగా లోపలి దూది ఎరుపు నలుపు రంగులోకి మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇటీవల కురిసిన వర్షాలతో కాయల్లోని గింజల నుంచి మొలకలు వస్తుండటం దూది ఎరుపు నలుపు రంగులోకి మారుతుండడంతో ఆందోళనకు గురైతున్నారని, కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసినారు .

## గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ చేయించుకోవాలి

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీని పొందాలంటే హెచ్పీ గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈకేవై సీ చేయించుకోవాలని రామ్ హెచ్పీ గ్యాస్ పంపిణీదారులు ఒక ప్రక టనలో తెలిపారు. గ్యాస్ డెలివరీ బోయ్స్ ఇం టికి వచ్చినప్పుడు వారికి సహకరించి ఈ కేవైసీ చేయించుకోవాలని అర్హత కలిగిన వారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 500 గ్యాస్ సిలెండర్ను పొందే అవకాశం ఉంటుందన్నారు. గ్యాస్ కనెక్షన్ తీసు కున్న ఐదు సంవత్సరాలు దాటిన ప్రతీ వినియోగదారుడికి రూ. 190 తీసుకుని పైపును మార్చి గ్యాస్ నంబర్కు హెచ్పీసీఎల్ ప్యాకే జీలో అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కెవైసీ చేయించుకోని




వినియోగదారులకు గ్యాస్ సరఫరాలో ఆటంకం కలిగినా, ప్రమాద వశాత్తు ఏమైనా జరిగినా హెచ్పీ గ్యాస్, పౌర సరఫరాల సంస్థ, హెచ్పీసీఎల్ ఎలాంటి బాధ్యతవహించదన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి.

బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 13. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గోపరాజుపల్లి ఆరూరు, మల్లె పెల్లి, నాగారం సంగం, దాసిరెడ్డిగూడెం గ్రామాలలో రాత్రి రెండు గంటల 30 నిమిషాల నుండి భారీ వర్షం కురవడంతో రైతన్నలు అకాల వర్షానికి వరి ధాన్యం పత్తి,చాలా నష్టపోయినమని ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి వర్కుడు పెల్లి గ్రామం నుండి మీడియాతో మాట్లాడుతూ.

వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వర్షానికి ధాన్యం తడవడంతో తీవ్ర ఆవేదం వ్యక్త పరిచినారు. పత్తి సాగు చేసిన రైతులను అకాల వర్షాలు నిండా ముంచాయని ఆగకుండా కురుస్తున్న వానలతో పత్తి కాయలు నల్లగా మారగా లోపలి దూది ఎరుపు నలుపు రంగులోకి మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇటీవల కురిసిన వర్షాలతో కాయల్లోని గింజల నుంచి మొలకలు వస్తుండటం దూది ఎరుపు నలుపు రంగులోకి మారుతుండడంతో ఆందోళనకు గురైతున్నారని, కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసినారు .



## తిరుమలాపురంలో brs మరియు cpm పార్టీలకు భారీ షాక్ !





సి. కె న్యూస్, చింతకాని ప్రతినిధి :ఈ రోజు తిరుమలాపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి వీరయ్య ఆధర్యంలో 5 కుంటుంబాలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ ఐయరు. వారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందా రావు ,మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలుగోన్నారు పార్టీలో జాయిన్ ఐనా వారు బండి వెంకటేశ్వర్లు , బండి ఉదయ్ ,ఐతం శ్రీను,చాపలమడుగు ప్రభాకర్,ఐతం కాటయ్య,పుట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు

## జూలూరుపాడు లో డయాలసిస్ కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి,,,

- డయాలసిస్ సకాలంలో అందక పేద ప్రజలు మరణిస్తున్న పట్టించుకోని ప్రభుత్వం
- %ూూ౯ఖీ% జిల్లా సహాయ కార్యదర్శి %ంఎ% చాంద్ పాషా



సీకే న్యూస్ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ,మండలం లో కిడ్నీ వ్యాధి నా పడి 50 మంది డయాలసిస్ పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని , జిల్లా కేంద్రంలో కొత్తగూడెం వెళితే బెడ్లు ఖాళీగా లేవని , ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్లిన అదే పరిస్థితి నెలకొందని పడకలు కొరత ఉందని, డయాలసిస్ బాధితులను వెనక్కి పంపుతున్నారని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి %ంఎ% చాంద్ పాషా , విమర్శించారు,, జూలూరుపాడ్ మండలం నుంచి డయాలసిస్ పేషెంట్లు మండల వ్యాప్తంగా అధికంగా ఉన్నారని, సరైన సమయంలో డయాలసిస్ అందక గత 3 సంవత్సరాల కాలంలో 12 మంది చనిపోయారని మండల వ్యాప్తంగా పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా లేని కారణంగా ప్రైవేట్ ఆస్పత్రిలో సేవలు పొందక మంచనికి పరిమితం అవుతున్నారని , జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డయాలసిస్ కేంద్రం కోసం స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ సంబంధిత అధికారులతో, మాట్లాడి ఈ ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం కోసం కృషి చేయాలని కోరారు

# మేడారం అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రులు

- మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సీతక్క కు స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- రూ.251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి
- శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది
- వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.పంచాయితీ రాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క




**సి కె న్యూస్ ప్రతినిధి తాడ్వాయి:** అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్
పార్లమెంటు సభ్యులు గార్లకు
జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,
ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

అనంతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ది పనులు చేపట్టాలని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందించడం జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తి తో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్చార్జ్ మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణ లో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు.

ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షించడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చేసిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటిస్తూ జాతర వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని తెలిపారు.

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ....

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు.

శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.

మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జ్, స్థానిక మంత్రి, జిల్లా అధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు.

పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్ని విషయాలలో అధికారులకు తగు సూచనలు కూడా చేశామని పేర్కొన్నారు.

ఈ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధి చేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతో విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.

2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎం.పి. బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు
ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు
పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సహుద్యోగులకు ఆర్థిక వితరణ.

- సహచరుల పట్ల సానుభూతితో నిలిచిన సింగరేణి ఎస్, పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్.
- మణుగూరు సింగరేణి ఎస్, పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ చేత సవుద్యోగులకు రూ.66,600 ఆర్థిక సహాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ మణుగూరు ప్రతినిధి,( సాయి కౌశిక్),అక్టోబర్ 13,** పినపాక నియోజకవర్గం మణుగూరులో మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన ఘనమైన సంఘటన చోటుచేసుకుంది. సింగరేణి ఎస్, పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరూ కలసి, తమ సహచర ఉద్యోగుల కుటుంబాల పట్ల సానుభూతి చూపుతూ ఒక ఆత్మీయమైన ఉదాహరణ సృష్టించారు.

ఇటీవల ఎం. రాజనర్సు, ఎం. విశ్వేశ్వరరావు ల తండ్రి మాటేటి నరసయ్య మరణించగా, బి. రమేష్ బాబు తల్లి, తండ్రి ఇద్దరూ కేవలం వారంరోజుల వ్యవధిలోనే కన్నుమూయడం కుటుంబాలకు తీవ్ర ఆవేదన కలిగించింది. ఈ దుఃఖ సమయంలో "మేమున్నాం ం మీరు ఒంటరిగా లేరు" అనే ఆత్మీయతను తెలియజేస్తూ తోటి సెక్యూరిటీ గార్డ్స్ అందరూ స్వచ్ఛందంగా సహకరించారు.

తమ తక్కువ వేతనాల మధ్యనుండే సాయం అయినా, వారి హృదయాల విశాలతను ప్రతిబింబించేలా మొత్తం రూ. 66,600 రూపాయలను సేకరించి అందజేశారు.

అందులో ఎం. రాజనర్సు కు రూ. 16,900, ఎం. విశ్వేశ్వరరావు కు రూ. 16,900, బి. రమేష్ బాబు కు రూ. 32,800 రూపాయలు అందించారు.

ఈ సంఘటన మానవతా విలువలను, సహోద్యోగుల పట్ల ఉన్న ప్రేమాభిమానాలను ప్రతిబింబిస్తూ, సమాజానికి ఒక ఆదర్శంగా నిలిచింది. తమ సహచరుల కష్టసుఖాల్లో భాగస్వాములవ్వడం ద్వారా ఈ సెక్యూరిటీ గార్డ్స్ నిజమైన సామాజిక బంధం అంటే ఏమిటో చాటిచెప్పారు. స్థానిక ప్రజలు, అధికారులు, సహోద్యోగులు ఈ మానవీయ చర్యను ఘనంగా అభినందిస్తున్నారు.

ఈ కార్యక్రమం లో సింగరేణి అధికారులు, ఎస్ %a% పి సి, జమిదారులు, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్స్, రామవుతార్, డి సుధాకర్, షేక్ రబ్బాని, మరియు ఎస్ %a%పి సి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరూ పాల్గొన్నారు.

# తిరుమలాపురంలో టిఆర్ఎస్ మరియు సి పి ఎం పార్టీలకు భారీ షాక్ !





**సి. కె న్యూస్, చింతకాని ప్రతినిధి :** తిరుమలాపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి వీరయ్య ఆధర్యంలో 5 కుంటుంబాలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ ఐయరు. వారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందా రావు ,మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలుగోన్నారు పార్టీలో జాయిన్ ఐనా వారు బండి వెంకటేశ్వర్లు , బండి ఉదయ్ ,ఐతం శ్రీను,చాపలమడుగు ప్రభాకర్,ఐతం కాటయ్య,పుట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు


# ఫైలేరియా ( బోధకాలు) వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన డాక్టర్ అల్తాఫ్



**సి. కె న్యూస్, చింతకాని ప్రతినిధి** :డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో నేరడ గ్రామం లో ప్రారంభిం చబడింది ఈరోజు,రేపు
బోదకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించుటకు ఏర్పాటు చేయబడింది, ఈ పరీక్షలు ప్రభుత్వము వారి ఆదేశానుసారం
గుర్తించబడిన ఇండ్లలో మాత్రమే ఈ పరీక్షలు నిర్వహించిన తర్వాత వ్యాధి నిర్ధారణ అయినట్లయితే
వారికి చికిత్స అందించ బడును ఈ ప్రోగ్రాం 13,14 న నేరడ లో 15,16 న పాతర్లపాడు 17,18 న లచ్చగూడెం గ్రామాలలో జరుగును. ఈ కార్యక్రమంలో
పల్లె దవఖాన డాక్టర్ అల్తాఫ్ సోయల లు, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నేత్ర సూపర్వైజర్లు వీరేందర్ ,నాగేశ్వరావు, ల్యాబ్ టెక్నీషియన్ రామారావు ,పద్మ ఆశలు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనపై కూనంనేని ప్రత్యేక దృష్టి.

- మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణాలకు రూ.20 లక్షలు మంజూరు.
- సుజాతనగర్ కేంద్రంలో చేపట్టనున్న నిర్మాణాలు.
- త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం : ఎమ్మెల్యే కూనంనేని.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 13** ,కొత్తగూడెం /సుజాతనగర్ : నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన కనీస మౌలికవసతుల కల్పనపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతుండగా, అనేక అభివృద్ధిపనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా సుజాతనగర్ మండల కేంద్రంలో మరుగుదొడ్లు, బస్ షెల్టర్, వేపలగడ్డలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 10లక్షలు, సుజాతనగర్ మండల కేంద్రం, వేపలగడ్డ గ్రామ సెంటర్లో బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి వివక్ష ఉండబోదని, నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన అవసరాలు గుర్తించి ఇప్పటికె ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందించామని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 10 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ తో నగరంలో మార్పు స్పష్టంగా కనిపించాలి
- నగర వ్యాప్తంగా రోడ్లు, పార్కులు, సెంటర్లు పూర్తిగా శుభ్రం చేయాలి
- తెల్లవారుజామున నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -13:** నగరాన్ని మెరుగైన పారిశుద్ధ్య సేవలతో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

సోమవారం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి నగరంలో పర్యటించి, ప్రధాన రహదారులు, పార్కులు, మయూరి సెంటర్, వైరారోడ్, ప్రభుత్వ హాస్పిటల్, ఇల్లందు క్రాస్ రోడ్ సెంటర్ లలో పరిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. చెత్త సేకరించే కార్మికులు, జవానలతో కలెక్టర్ ముచ్చటించారు. సైడ్ డ్రెయిన్లు శుభ్రపర్చాలని, రోడ్డు లో పేరుకపోయిన మట్టి ఎత్తివేయాలని, డివైడర్స్ లోని మొక్కలను కాపాడాలని, పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేయాలని సూచించారు. పర్యటనలో బైపాస్ రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, శ్రీశ్రీ రోడ్ లలో మరమత్తులు చేసిన గుంతల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలో పది రోజులపాటు ప్రత్యేక ప్రణాళికతో పారిశుద్ధ్య డ్రైవ్ ను చేపట్టామన్నారు. నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు. చెత్తను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రత్యేక డ్రైవ్ రోజువారీ పారిశుధ్య పనులకు దోహదంగా ఉంటుందని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసిన తర్వాత ముందు, ఆ తరువాత తేడాను తెలియజేసేలా ఫోటోలు తీయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.

నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ క్రింద శానిటేషన్ నిర్వహించిన ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అక్కడ ఎటువంటి మార్పు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిస్తే సంబంధిత జవాన్, ఇతర అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. నగరంలో 15 రోజులలో ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్, జవాన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు (LOC) అందజేత

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూర్: మండల కేంద్రానికి చెందిన పానుగంటి బాల గంగాధర్ (గంగాధర్ పంతులు) గారు అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (%టాజ%)కు దరఖాస్తు చేసుకున్నారు.

ఈ నేపథ్యంలో, ప్రభుత్వ విప్ %a% ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు ప్రత్యేక చొరవ తీసుకుని ?5,00,000 (ఐదు లక్షల రూపాయలు) మంజూరు చేయించగా, ఈ రోజు చెక్కును గంగాధర్ గారి కుటుంబానికి స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:
"పేద, మధ్యతరగతి ప్రజలకు భరోసా కలిగించే మానవతా విలువల పాలన మా లక్ష్యం. ఆరోగ్య సమస్యల వల్ల ఎవరూ అప్పుల బారిన పడకుండా, ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది." అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ గుండెగాని ఐలయ్య గారు పాల్గొన్నారు.చెక్కు మంజూరు చేయడంలో సహకరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , యాస లక్ష్మారెడ్డి జన్నాయికోడె నగేష్ , పోతగాని మల్లేశం , గుండెగాని ఐలయ్య కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ గంగాధర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు...

# ఆర్థిక సహాయం అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 13.** యాదాద్రి భువనగిరి జిల్లా:-వలిగొండ మండల్:-పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన పల్లపు శీను కుమారుడు పల్లపు అజయ్ గారు హయత్ నగర్ హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీ కావడం వలన చికిత్స పొందుతూ రెండు నెలలుగా హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించారు , వారి యొక్కకుటుంబ సభ్యులకి (%రాజీ=% ఫౌండేషన్) ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో (5000 వేల రూపాయలు ) అందజేశారు..

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు , పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదంలో పూరీలు దగ్ధం

- కాలి బూడిదైన డిగ్రీ సర్టిఫికెట్స్
- సందర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) అక్టోబర్ 13 ,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం మేళ్ల మడుగు గ్రామంలో సోమవారం వట్టం నాగేశ్వరావు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లు కాలి బూడిదైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని ఫర్నీచర్, గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులు ఊళ్లో లేరు, గ్రామస్థులు వెంటనే స్పందించి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించగా అప్పటికే పూర్తిగా దగ్దమైంది. ఈ సంఘటనలో ఇద్దరు కుమార్తెల డిగ్రీ సర్టిఫికెట్స్ 50 వేల నగదు నిత్యావసర సామాగ్రి పూర్తిగా కాలిపోయాయని బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బాధ్యత కుటుంబానికి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు .కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని , ప్రభుత్వపరంగా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , సి ఐ బత్తుల సత్యనారాయణ గారు, ఎస్ ఐ రాజేందర్ , పి ఏ సి ఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ , ఆర్ ఐ సౌజన్య ,మండల నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, మంగీలాల్, సరిత, నవీన్, బోడ సరిత, మాడె మధు, కృష్ణ, కిషన్, చిట్టిబాబు, శంకర్,సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -13:** నెలవారి తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవిఎం గోడౌన్ సీల్ ను ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్లు ఉన్న గది సీల్ కలెక్టర్ పరిశీలించారు. ఫైర్ అలారం సరిచూసుకోవాలని, అగ్నిమాపక యంత్రాలు కండీషన్ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా 19వ జన్మదిన వేడుకలు.

**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 13.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో ఘనంగా 19వ జన్మదిన వేడుకలు గోలనుకొండ శివశంకర వరప్రసాద్ స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకను నిర్వహించుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్నేహితులు మరియు రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపిలోకి ఖమ్మం డాక్టర్ న్యూరో సర్జన్ కె. మారుతి గౌడ్

- బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఆధ్వర్యంలో చేరిక
- పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు

**సి కె న్యూస్ ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ (బిజెపి) తెలంగాణ రాష్ట్రంలో తన బలాన్ని మరింత పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ డాక్టర్, న్యూరో సర్జన్ అయిన డాక్టర్ కె. మారుతి గౌడ్ సోమవారం అధికారికంగా బిజెపి పార్టీలో చేరారు. హైదరాబాద్ నాంపల్లిలోని రాష్ట్ర బిజెపి కార్యాలయం నందు జరిగిన ఈ ముఖ్య కార్యక్రమంలో, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు మారుతి గౌడ్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు మరో 50 మందిని కూడా పార్టీలోకి ఆహ్వానించి బిజెపి కండువా కప్పారు. ఖమ్మం నుంచి వచ్చిన డాక్టర్ మారుతి గౌడ్ చేరిక పార్టీకి, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో, మరింత బలాన్ని చేకూరుస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైద్యరంగంలో ఆయనకున్న అనుభవం, ప్రజాసంబంధాలు పార్టీ బలోపేతానికి దోహదపడతాయన్నారు. అనంతరం మారుతి గౌడ్ మాట్లాడుతూ, బిజెపి సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం నచ్చడం వల్లే తాను పార్టీలో చేరినట్లు తెలిపారు. తన వృత్తిపరమైన అనుభవంతోపాటు, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలను వేదికగా చేసుకుంటానని, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు



ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి వాసుదేవరావు, సన్నీ ఉదయ్ ప్రతాప్, నంబూరి రామలింగేశ్వరరావు, మండడపు సుబ్బారావు,ఆకుల నాగేశ్వరావు, బోయినపల్లి సురేష్,కొండా గోపి, రుద్రగాని మాధవ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లా అధికారులకు నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -13:** సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సోమవారం నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలో ఇటీవల కాలంలో హార్ట్ ఎటాక్ వల్ల చాలా మంది మరణిస్తున్నారని, హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే సిపిఆర్ చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు.

సిపిఆర్ చేసేందుకు వైద్య రంగంలో ఎటువంటి అనుభవం అవసరం లేదని, సాధారణ మనుషులు కూడా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గోల్డెన్ అవర్ లో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడ గలుగుతామని అన్నారు.

మనిషి ఎప్పుడైనా స్పృహ కోల్పోతే వెంటనే సిపిఆర్ చేయాలని కలెక్టర్ సూచించారు. సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్ అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం. అండ్ హెచ్ఓ చందూ నాయక్, ప్రోగ్రాం అధికారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి ఒక్కరూ రోజుకు 2 సార్లు బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలి
- ఇందిరా మహిళా డెయిరీ పని తీరుపై సమగ్ర రిపోర్టులి
- పెండింగ్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి
- ఇందిరా మహిళా డెయిరీ, జాతీయ రహదారులు, ఉద్యోగుల అటెండెన్స్ వంటి అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -13:** కలెక్టరేట్లో పని చేసే వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ విధులను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో ఇందిరా డెయిరీ, జాతీయ రహదారులు, ఉద్యోగుల అటెండెన్స్ వంటి అంశాలపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టరేట్ లో పని చేసే వివిధ శాఖల అధికారులు, సిబ్బంది 100 శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండుసార్లు నమోదు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. సాయంత్రం హాజరు వేయకుండా వెళ్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా అధికారులకు తెలిపారు. 90 శాతం తగ్గకుండా ప్రతి డిపార్ట్మెంట్ అటెండెన్స్ నమోదు కావాలని అన్నారు. విధులకు సకాలంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది హాజరు కావాలని అన్నారు. ఫీల్డ్ విజిట్ వివరాలు ప్రతి కార్యాలయంలో కదలికల రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు.

ఇందిరా మహిళా డెయిరీ సంబంధించి సమగ్ర రిపోర్టు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లో చాలా తక్కువగా యావరేజ్ పాల ఉత్పత్తి జరుగుతుందని, దీనికి గల కారణాలను క్షేత్ర స్థాయిలో రివ్యూ చేయాలని కలెక్టర్ అదనపు కలెక్టర్ కు సూచించారు.

మధిర ఔటర్ రింగ్ రోడ్డు, హై లెవల్ బ్రిడ్జి, జాతీయ రహదారి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ పనులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి ...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -13:** జిల్లాలో వానాకాలం సాగు జరిగిన ధాన్యం, పత్తి పంట కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ధాన్యం , పత్తి కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతిపాదిత ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఆ కొనుగోలు కేంద్రంలో మౌళిక వసతులు ఉన్నాయా, అప్రోచ్ రోడ్డు ఉందా వంటి అంశాలను పరిశీలించి రిపోర్టు అందించాలని కలెక్టర్ తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని అన్నారు. గన్ని బ్యాగులను కొనుగోలు కేంద్రాల వద్ద కోతలు ప్రారంభమైన తర్వాత అందుబాటులో పెట్టాలని అన్నారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరగాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలని, గతంలో ఇబ్బందులు ఎదురైన సంఘాలను తొలగించాలని అన్నారు.

పత్తి కొనుగోలు కూడా సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, జిన్నింగ్ మిల్లుల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా లో ఎక్కడా రైతుల ధర్నా అనే వార్త రావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో డి.ఎం. సివిల్ సప్లైస్ శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, అధికారులు తదితరులు పాల్గొన్నారు



# యంగ్ ఇండియా గురుకులాలలను వేగవంతంగా నిర్మించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు, విద్యుత్ వంటి మౌళిక వసతుల కల్పన
- జూనియర్ కళాశాల మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి
- యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -13:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయ భవనాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం సంబంధించి పత్రికల్లో తప్పుడు వార్తలు ప్రచురితమైతే వెంటనే రిజెండర్ జారీ చేయాలని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం సంబంధించి బిల్లులు 24 గంటల లోపు క్లియర్ చేయడం జరుగుతుందని, పనులు ఎక్కడా ఆలస్యం కావడానికి వీలు లేదని అన్నారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల వ్యయంతో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 3500 పైగా పిల్లలకు వసతి కల్పించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం నిర్మిస్తుందని కలెక్టర్ తెలిపారు.

యంగ్ ఇండియా గురుకులాలో నిర్మిస్తున్న ప్రాంతాలలో విద్యుత్ లోడ్ ను తట్టుకునే దిశగా సబ్ స్టేషన్ నిర్మాణ ప్రతిపాదనలను విద్యుత్ శాఖ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి అవసరమైన విద్యుత్ సరఫరా పనులు తాత్కాలికంగా అందించాలని అన్నారు.

రాబోయే 30 సంవత్సరాల వరకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా యంగ్ ఇండియా విద్యా సంస్థల వద్ద ఇన్ ఫ్రా అభివృద్ధి చేయాలని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంప్, ట్యాంకు నిర్మాణం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.

జిల్లాలో ఇన్ డోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూములను యుద్ధ ప్రాతిపదికన గుర్తించి సంబంధించి శాఖలకు వెంటనే కేటాయించేలా ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో 3 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులను సక్రమంగా వినియోగిస్తూ ఆ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో జూనియర్ కళాశాల మరమ్మత్తుకు 2 కోట్ల 90 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని వీటిని సక్రమంగా వినియోగిస్తూ అవసరమైన పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ విద్యకు సంబంధించి కళాశాలలో ఎఫ్.ఆర్.ఎస్. హాజరు రిపోర్ట్ అందించాలని అన్నారు.

ప్రతి అధికారి వారానికి రెండు గురుకుల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పరిస్థితులను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్. ఈ. శ్రీనివాసా చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.